కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కొల్చారం, అక్టోబర్ 22 : కొల్చారం మండల పరిధిలోని రంగంపేటలో పీఏసీఎస్ ఆధ్వరంలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ మంగళవారం సందర్శించారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ అరిగే రమేశ్, సీఈవో నవీన్, సొసైటీ డైరక్టర్లు రైతులు ఉన్నారు.

రంగంపేటలో కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమశాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

నిఘానేత్రాల పనితీరుతో..

మెదక్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ మొదలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, ఏరియా దవాఖానల్లో జిల్లా వ్యాప్తంగా 160 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేశామని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. సమీకృత కలెక్టరేట్‌లో మంగళవారం వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను ఆయన పరిశీలించారు. వివిధ శాఖల అధికారుల పనితీరుపై అవగాహన కల్పించామన్నారు. కలెక్టర్ వెంట ఈడీయం సందీప్, సీసీటీవీ కెమెరాల టెక్నిషియన్ కాశీం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నర్సాపూర్, అక్టోబర్ 22 : మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో మంగళవారం ట్రైనీ సివిల్ సర్వీసెస్ బృందం పలు అభివృద్ధి పనులను పరిశీలించింది. మొదటగా గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, నర్సరీ, క్రీడా ప్రాంగణం, సెగ్రిగేషన్‌షెడ్లను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఎంపీడీవో మధులత, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో అంజిరెడ్డి, ఈసీ ముజీబ్, టీఏ మురళి, పంచాయతీ సెక్రటరీ మల్లేశం, తారాసింగ్, నగేశ్, చంద్రశేఖర్, ప్రవీన్, సంతోష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీప్రసాద్ తదితరులు ఉన్నారు.

ట్రైనీ అధికారుల పర్యటన

కౌడిపల్లి, అక్టోబర్ 22 : మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో రెండో రోజు ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు గ్రామంలో పురవీధుల గుండా తిరుగుతూ సంక్షేమ పథకాల అమలుపై అడుగుతూ ప్రజ లతో మమేకమై వివరాలు తెలుసుకున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలి

రామాయంపేట, అక్టోబర్ 22 : ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందినప్పుడే పథకాలు అందినట్టని శిక్షణ ఐఏఎస్‌లు పేర్కొన్నారు. మంగళవారం రెండో రోజు రామాయంపేట మండలం డి.ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ, తదితర ప్రభుత్వ శాఖలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన శిక్షణ ఐఏఎస్‌లు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట రామాయంపేట ఎంపీడీవో షాజులుద్దీన్, ఏపీవో శంకర్, కార్యదర్శి మహేందర్ ఉన్నారు.

డి. ధర్మారంలో ప్రభుత్వ పాఠశాలలో ట్రైనీ ఐఏఎస్‌లు

ప్రభుత్వ దవాఖానల్లో నాణ్యమైన వైద్యం

చిన్నశంకరంపేట,అక్టోబర్ 22 : ప్రతి పేదవాడికి ప్రభుత్వదవాఖానలో అన్నిరకాల వైద్య సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డీఎంహెచ్‌వో శ్రీరాం తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేటలో పీహెచ్‌సీని తనిఖీని చేసి ప్రయోగశాల, ఓపి గదిని పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. వైద్యులు నవీన్‌కుమార్, మండల వైద్యాధికారి సాయిసింధు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీరాం

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం..

శివ్వంపేట, అక్టోబర్ 22 : ఆపదలో ఉండే నిరుపేదలకు సీఎం సహాయనిధి వరమని ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షుడు, శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. మండలంలోని ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల యాదిరెడ్డికి ప్రభు త్వం నుంచి మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం అందజేశారు. మాజీ సర్పంచ్‌లు నల్ల బాలరాజ్, రంగీలా ఆంజనేయులు, బా నోత్ రాజు, బం డారి శ్యామలా వెంకటేశ్, నాయకులు లింగోజీగూడ నాగ్యారి యాదగిరి, మదన్ లాల్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మాజీ ఎంపీపీ హరికృష్ణ

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

నిజాంపేట, అక్టోబర్ 22 : అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన కల్వకుంటలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుంటకు చెందిన కృష్ణ (36) ఆదివారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిపోయి రాత్రి అయినా తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ వెనుక కృష్ణ మృతదేహం లభ్యమైంది. కుమారుడి మృతిపై అనుమానం ఉందని మృతుడి తల్లి బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

బకాయిలు వెంటనే విడుదల చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 22 : పెండింగ్‌లో గల రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్‌కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి రాందాస్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఏబీవీపీ నాయకులు ప్రశాంత్, అనిల్, కార్తికేయ, మల్లేశం, నితిన్, నవీన్, హరి, సమీర్, ఇందు, పూజిత, నిఖిల్, అంబిక తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

చిలిపిచెడ్, అక్టోబర్ 22 : రాబోయే స్థానిక ఎన్నికల్లో 50 శాతం వరకు ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు కర్రోళ్ల హన్మంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిలిపిచెడ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో అధిక సంఖ్యల్లో బీసీ వర్గమేనని అందులో 70 శాతానికి పైగా గంగపుత్రులు(ముదిరాజ్) ఉన్నారన్నారు. 50 శాతానికి పై గా ముదిరాజ్ కులానికి రిజర్వేషన్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

అక్షయ ఫౌండేషన్ సేవలు భేష్

శివ్వంపేట, అక్టోబర్ 22 : సొంత డబ్బులతో సహకారం అందిస్తున్న అక్షయ ఫౌండేషన్ సభ్యుల సేవలు భేష్ అని రత్నాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరికెల వెంకటేశం, గ్రామస్తులు అన్నారు. రత్నాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరికీ అక్షయ ఫౌండేషన్ సభ్యులు గూడూరు బోయిని సురేశ్ యాదవ్, మహేశ్, సాయి, భాను, పవన్, మింటూ, రోహిత్ చేతుల మీదుగా స్కూల్ బ్యాగులు, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పలకలు అందజేశారు. హెచ్ఎం అరికెల వెంకటేశం, ఉపాధ్యాయులు సరితా జ్యోతి, సంధ్యారాణి, గౌసోద్దీన్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరికరాలు అందజేస్తున్న అక్షయఫౌండేషన్ సభ్యులు

ధాన్యం వర్షార్పణం

మెదక్, నర్సాపూర్, రామాయంపేటలో అకాల వర్షాలకు తడిసిన ధాన్యం

మెదక్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : ఆరుగాలం కష్టపడి చేతికొచ్చిన ధాన్యం నీటి పాలు కావడంతో రైతుల్లో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోంది. అధికారుల నిర్లక్ష్యం, కేం ద్రాల్లో కొనుగోలు జరపకపోవడం, సౌకర్యాలు కల్పించకపోవడం ఫలితంగా అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. మెదక్ జిల్లాలో అకాల భారీ వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతింటుండడం రైతన్నలు నష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. సరిగా పంటలు కోతలకు రావడం, చేతికి అందడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించగా, ఆ ధాన్యాన్ని వర్షం ముంచెత్తింది. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లోని రైతన్నల ధాన్యం రాశులు నీటి పాలవతుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. జిల్లాలో సోమవారం కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని వేల క్వింటాళ్లలో ధాన్యం తడిసి ముద్దయ్యాయి. దీంతో తడిసిన ధాన్యాన్ని ఎవరు కొంటారని రైతులు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో మెదక్, నర్సాపూర్, రామాయంపేట, చేగుంట, హవేళీఘనాపూర్, నిజాంపేట్, కౌడిపల్లి, కొల్చారం, చిలిపిచేడ్, వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం నుంచి వరి ధాన్యం కాపాడేందుకు రైతులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

టార్పాలిన్లు సైతం అందించడం లేదు..

పంటను కోసి ఆరు రోజులైంది. ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రంలో పోశా. దీంతో వరిని ఆరబెట్టగా తీరా అకాల వర్షం కురవడంతో ధాన్యం అంతా తడిసిపోయింది. అధికారులు కనీసం టార్పాలిన్లు కూడా అందించడం లేదు.

-చాకలి సిద్ధిరాములు, చిన్నశంకరంపేట మండలం

రామాయంపేటలో..

రామాయంపేట, అక్టోబర్ 22 : సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దైంది. రామాయంపేట పట్టణంతో బాటు మండలంలోని కాట్రియాల, కోనాపూర్, రాయిలాపూర్, అక్కన్నపేట, ఝాన్సిలింగాపూర్, తొనిగండ్ల, ల క్ష్మాపూర్, పర్వతాపూర్, దంతెపల్లి తదితర గ్రామాల్లో జోరుగా వర్షం కురిసింది. తమను ప్ర భుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

మెదక్‌లో నీటి పాలైన ధాన్యం

రామాయంపేటలో వర్షానికి కొట్టుకు పోతున్న ధాన్యం గింజలు

ప్రభుత్వం ఆదుకోవాలి

ధాన్యం మొత్తం వర్షం చినుకులకు తడిసి ముద్దయ్యింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కనీసం టార్పాలిన్లు లేక ధాన్యం అంతా చేతికి రాకుండా పోయిం ది. మా కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

-లక్ష్మి మహిళా రైతు, రామాయంపేట

అమరవీరులకు సూచకంగా సైకిల్ ర్యాలీ

రామాయంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున పోలీసులు, యువత

మెదక్ అర్బన్, అక్టోబర్ 22 : పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి రాందాస్ చౌరస్తా వరకు సైకిల్, ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, సాయుధ దళ డీఎస్పీ రంగనాయక్ పాల్గొన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, అక్టోబర్ 22 : రామాయంపేట పట్టణంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాజగౌడ్ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల నుంచి వచ్చిన ఎస్సైలు, సిబ్బంది రామాయంపేటలో పెద్ద ఎత్తున సైకిల్, బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. వారోత్సవాలకు రామాయంపేట, చేగుం ట, నిజాం పేట, నార్సింగి, చిన్నశంకరంపేట ఎస్సైలు బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణగౌడ్ తదితరులు హాజరయ్యారు.

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

అక్రమ నిర్మాణాలపై విచారణ

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వెల్దుర్తి, అక్టోబర్ 22 : మండల కేంద్రమైన వెల్దుర్తి-మెదక్ ప్రధాన రహదారి పక్కన నిర్మించిన నిర్మాణాలపై పలు ఫిర్యాదులు వచ్చాయని, ఫిర్యాదులను పరిశీలించి పూర్తిస్థాయి విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వెల్దుర్తికి వచ్చిన అదనపు కలెక్టర్ ఫిర్యాదు నిర్మాణాలను తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు, అనుమతులు, భూమి పత్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి, నిర్మాణాలకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెల్దుర్తి-మెదక్ ప్రధాన రహదారి పక్కన నిర్మించిన దుకాణాల సముదాయాలు ప్రభుత్వ భూమిలో నిర్మించారని ఫిర్యాదులు వచ్చాయని, దీంతో నిర్మాణాలను, సంబంధిత పత్రాలను పరిశీలించామన్నారు. అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు పండించిన ప్రతి చివరి గింజనూ కొనుగోలు చేస్తామన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ఇండేన్ గ్యాస్ అక్రమాలపై విచారణ

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎస్‌వీఆర్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి ఫోన్ చేసి నివేదిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ వెంట ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణ, ఆర్ ఐ జయ భరత్‌రెడ్డి, సర్వేయర్ నర్సింగరావు, ఈవో బలరాంరెడ్డి ఉన్నారు.

భద్రతా స్కీమ్ చెక్కు అందజేత

మెదక్ అర్బన్, అక్టోబర్ 22 : సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీస్‌శాఖ కృషి చేస్తుందని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా అర్మ్డ్ సందు పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రీజైపాల్ మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు పోలీస్ భద్రత స్కీమ్ ద్వారా రూ. 8 లక్షల చెక్కును ఎస్పీ అందజేశారు. అదనపు ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నర్సాపూర్, అక్టోబర్ 22 : మండల పరిధిలోని జక్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై సత్తాచాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫర్హానా మాట్లాడుతూ ఆదివారం సంగారెడ్డి జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఖో-ఖో పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయకేతనం ఎగరవేశారు. అండర్-14లో భాగంగా ప్రసన్న, శ్రీజ, దివ్య పాల్గొని విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను విజయానికి సహకరించిన పీడీ అశోక్‌ను ప్రిన్సిపాల్ ఫర్హానా, బృందం అభినందించారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

కౌడిపల్లి, అక్టోబర్ 22 : కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామ పరిధిలో సౌమ్య తండా, కోమటి కుంట తండాలో గేదెలు, ఆవులకు గాలి కుంటు వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తగా టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని నర్సాపూర్ ఏరియా వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జనార్దన్‌రావు ఆకస్మిక తనిఖీలు చేశారు. కౌడిపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేవీ వో సుదర్శన్ పాని, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సిబ్బంది సుజాత, పాడి రైతులు పాల్గొన్నారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్,అక్టోబర్ 22 : పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని చిట్కుల్ పశువైద్య వెటర్నరీ అసిస్టెంట్ ఇబ్రహీం అన్నారు. మండల పరిధిలో జగ్గంపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్య సిబ్బందిలో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని రైతులకు తెలిపారు. టీకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యఅధికారి సూచించారు. సిబ్బంది వోఎస్‌లు శంకర్,అరవింద్,పాడి రైతులు పాల్గొన్నారు.

పశువులకు టీకా వేస్తున్న పశువైద్యవెటర్నరీ అసిస్టెంట్ ఇబ్రహీం

ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు

మెదక్ కలెక్టరేట్‌లో ఐకాస ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల ఐకాస జిల్లా చైర్మన్ దొంత నరేందర్

మెదక్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : ఉద్యోగులకు సహజంగా రావాల్సిన ఐదు విడతల కరువు భత్యం, అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని మెదక్ జిల్లా ఉద్యోగుల ఐకాసా చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో సమస్యల సత్వర సాధనకు భోజన విరామ సమయ ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్ల క్ష్య ధోరణి వీడనాడాలన్నారు. ఐకాసా స్టీరింగ్ కమిటీ సభ్యులు, మినికే రాజ్ కుమార్, మహేందర్ గౌడ్, ప్రణీద్ కుమార్, సంగయ్య, జగదీష్ చంద్ర, సాంసవ్ జయాకర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు ఫజులుద్దీన్, రఘునాథ్ రావు, లీల, సంయుక్త కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్, అక్టోబర్ 22 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ఇప్పటి వరకు చెల్లించలేదని, మ్యానిఫెస్టోలో పెట్టిన సీపీఎస్ రద్దు, డీఏలను, పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని టీపీయూఎస్ మండలాధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మండలంలోని గౌతాపూర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు డిమాం డ్ చేశారు.

రామాయంపేట బాలికల ఉన్నత పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న టీచర్లు

డీఏలను, పీఆర్‌సీని ప్రకటించాలి

రామాయంపేట, అక్టోబర్ 22 : ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్‌సీని వెంటనే ఇవ్వాలని తపస్ రాష్ట్ర ప్రాంత ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ పేర్కొన్నారు, రామాయం పేటకు విచ్చేసిన ఆయన పట్టణంలోని ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికైనా టీచర్లకు ఇస్తానన్న పెండింగ్ డీఏలను ప్రభుత్వం వెం టనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట స్వా మి, నాగేశ్వర్‌రావు, దేవిక, రాధిక, సుధారాణి, సత్యవతి, స్వరూపారాణి ఉన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, అక్టోబర్ 22 : రాంపూర్ ఉన్నత పాఠశాలలో టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు నల్ల బ్యా డ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ ఉపాధ్యక్షురాలు సుకన్య మాట్లాడుతూ 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకే కేటాయిస్తూ, పెండింగ్ డీఏతో పాటు నూతన పీఆర్‌సీని ప్రభుత్వం అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వరయ్య,అర్జున్, నరేశ్, చంద్రకాంత్, షాదుల్ ఉన్నారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి, అక్టోబర్ 22 : ఉపాధ్యాయులకు అందాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, డీఏ లను, పీఆర్‌సీలను వెంటనే ప్రకటించాలని టీపీయూఎస్ సభ్యులు డి మాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన సమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

బచ్చురాజ్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డైరెక్టర్ రమావత్ లక్ష్మి

నిజాంపేట, అక్టోబర్ 22 : మండలంలోని బచ్చురాజ్‌పల్లిలో రామాయంపేట పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డైరెక్టర్ రమావత్ లక్ష్మి మంగళవారం ప్రారంభించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని రైతులకు డైరెక్టర్ సూచించారు. కార్యక్రమంలో రామాయంపేట పీఏసీఎస్ సెక్రటరీ దుర్గా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాములు, రైతులు పాల్గొన్నారు.

హిందీ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 22 : మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ పోస్టుగ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు కలిగి ఉండి, పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలు కలిగి, బోధన అనుభవం గల వారికి ప్రాధ్యాన్యత ఇవ్వబడుతుందన్నారు. అర్హత గలవారు ఈనెల 23న ఒరిజినల్ సర్టిఫికెట్లతో డెమోకు కళాశాలకు ఉదయం 10 గంటల వరకు రావాలని విజ్ఞప్తి చేశారు.

అధ్యాపకుడు వేణుగోపాల్‌రావుకు డాక్టరేట్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 22 : మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకుడు వేణుగోపాల్‌రావు డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. రాజస్థాన్‌లోని జగదీష్ ప్రసాద్ జబ్బర్‌మల్ టిబ్రేవాలా విశ్వవిద్యాలయంలో డాక్టర్ దీపక్ పరేశ్ పర్యవేక్షణలో 'ప్రోటీనేషన్ ఆఫ్ సింగిల్ వాల్డ్ కార్బన్ నానో ట్యూబ్స్ అండ్ ఈట్స్ అప్లికేషన్ 'అను అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ పొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్‌రావును ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు సత్కరించారు.

గంజాయి మొక్కల పట్టివేత

అల్లాదుర్గం,అక్టోబర్ 22 : అక్రమంగా ఇంటి పేరట్లో సాగుచేస్తున్న గంజాయి మొక్కలను ఎక్సైజ్ అధికారులు పట్టుకున్న సంఘటన మండలంలోని ముస్లాపూర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. మొదక్ ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాదుర్గం మండలం ముస్లాపూ ర్ గ్రామానికి చెందిన క్యాసారం అంజయ్య తన ఇంటి వెనుక పెరట్లో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడు. సమాచారం మేరకు మంగళవారం మెదక్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించగా, అక్రమంగా సాగు చేస్తున్న మూడు గంజాయి మొక్